www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | బుధవారం 09, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 266 | పేజీలు: 08 | వెల: 5/

## రాముడి జన్మస్థలం నేపాల్!

- శివుడూ..విశ్వామిత్రుడు కూడా మావారే
- నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు



**ఖాట్మండ్,జూలై8(వార్త వేదిక సూర్య):** శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట

మిగతా 2లో..

## దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావుకు రాజాసింగ్ సవాల్




**హైదరాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య):** తాను డమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామ చంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని..

మిగతా 2లో..

## భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



**భద్రాచలం,జూలై8(వార్త వేదిక సూర్య):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో

మిగతా 2లో..

# యూరియా కోటా పెంచండి

- ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్
- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- మా యూరియా మాకు సకాలంలో పంపించండి
- కేంద్ర మంత్రి నడ్డాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



**న్యూఢిల్లీ,జూలై8 (వార్త వేదిక సూర్య):** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్‌జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

## ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్

- అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు
- డైరెక్ట్ ఎమెల్యే అయినోడికి రాజకీయాలు ఏం తెలుసు
- పదేళ్లు పాలన వెలగబెట్టిన వారి చరిత్ర ప్రజలకు తెలుసు
- రేవంత్‌ను గోకుడు ఎందుకు...తిట్టు తినడమెందుకు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూలై8 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు

మిగతా 2లో..




## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

- ఆరు గ్యారెంటీలు.. 420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా

**హైదరాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామ కాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట

మిగతా 2లో..

## కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కేటీఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**మహబూబాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే..

మిగతా 2లో..

## మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

- నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య):** జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు ఏఐ ఇండియా నుండి సీనియర్

మిగతా 2లో..






## వరదలతో హిమాచల్ అతలాకుతలం

- నీట మునిగిన బ్యాంకుకు కాపలా
- బంగారం, నగదు దొంగలపాలు కాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు

**సిమ్లా,జూలై8(వార్త వేదిక సూర్య):** హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతా వరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు

మిగతా 2లో..




## సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్,జూలై8 (వార్త వేదిక సూర్య):** నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగ ణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న

మిగతా 2లో..



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలు చెలరేగడంతో నలుగురు సజీవ దహనం

**హైదరాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య):** అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహన మయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటువంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక ప్రక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీలు పూర్తయిన తర్వాత అక్టోబర్‌నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు


(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు.



మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# రాముడి జన్మస్థలం నేపాల్!

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్టి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.

# దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

(మొదటి పేజీ తరువాయి)

లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు– వెల్లడించారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు– తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

(మొదటి పేజీ తరువాయి)

స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# యూరియా కోటా పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరోడిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యనే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీఆర్ అబద్దాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటుంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.




# వరదలతో హిమాచల్ అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టుకొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

## చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రికొండా సురేఖ

హైదరాబాద్,జూలై8(వార్త వేదిక సూర్య): భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

(మొదటి పేజీ తరువాయి)

మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కేసీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంత మంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.



# ప్రజావాణి కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ జూలై 08(వార్త వేదిక సూర్య): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిపిసిసి ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజలకు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:30 గంటల వరకు అందుబాటులో ఉండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను కూలంకషంగా విని అప్పటికప్పుడు సంబందిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలను సంబంధిత శాఖలకు అక్కడికక్కడే ఎండార్స్మెంట్ చేసి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్తా తదితరులు పాల్గొన్నారు






## పత్తి కలుపు నివారణలో జాగ్రత్తలు పాటించండి : ఏఓ కృష్ణ

పెద్ద శంకరంపేట, జూలై 08(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గల మార్చేట్ పల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఏఓ కృష్ణ పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా పత్తి పంటను పరిశీలించారు ఏవో కృష్ణ రైతులతో మాట్లాడుతూ పత్తి పంటకు వ్యాపించి వ్యాధుల పట్ల కలుపు నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

## పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూలై 08(వార్త వేదిక సూర్య):
కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సీతఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు అధికారులతో శానిటేషన్ సేఫ్టీ కిట్స్



పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల కొరకు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని జిహెచ్ఎంసి అందించిన ఈ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించాలని సూచించారు వర్షాకాలం సందర్భంగా క్రిమి కీటకాల నుండి సంరక్షణ కొరకు కిట్లు అని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ ఈ వెంకటేష్, ఎస్ ఎఫ్ ఐ, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి సిబ్బందికి కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జూలై 08(వార్త వేదిక సూర్య):
మంగళవారం బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్ లోని జిహెచ్ఎంసి సిబ్బంది కి కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక



కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని వారికి కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఆమె వెంట డీ ఈ వెంకటేష్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిఖార్సైన నేత వైఎస్ఆర్



ఎల్ బి నగర్, (వార్త వేదిక సూర్య):
ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన వారిలో నిఖర్సైన నేతల్లో వై ఎస్సార్ అగ్ర గణ్యులని టిపిసిసి నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ 76 జయంతి సందర్భంగా రామకృష్ణాపురం డివిజన్ చిత్రలేఅవుట్ లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్ర మంలో చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ మరియు జయంతి వేడుకలు

ఎల్ బి నగర్, జూలై 08(వార్త వేదిక సూర్య): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ మన్సూరాబాద్ X రోడ్ వైఎస్ఆర్ చౌరస్తాలో (కామినేని హాస్పిటల్) ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎల్బీ నగర్ నియోజకవర్గ



కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పల్లె అజయ్ కుమార్, కొత్తపేట డివిజన్ సేవాదల్ జనరల్ సెక్రటరీ ఇటుకల నగేష్, కొత్తపేట డివిజన్ సేవాదల్ వైస్ ప్రెసిడెంట్ ఆవుల మల్లేష్, లింగోజిగూడ డివిజన్ సేవాదల్ అధ్యక్షులు యాద వెంకటేష్ గుప్తా, దశరథ్ నాయక్, అక్రమ్, రాణి, ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బోనాల పండుగ ఏర్పాట్లపై కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 08(వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో రానున్న బోనాల పండుగ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు సమీక్షించారు.

ఈ మేరకు (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు), మాన్‌సూన్, రామ్‌కీ, హైడ్రా అధికారులతో కలిసి డివిజన్‌లోని అమ్మవారి దేవాలయాలు, వాటి పరిసర ప్రాంతాలను ఆయన పర్యటించారు. రానున్న ఆదివారం బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు పనులు (ప్యాచ్ వర్క్), భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, తాత్కాలిక దీపాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో కల్పించాలని అధికారులను తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి, ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు నోముల ప్రకాష్, రావుల భాస్కర్, కాశమౌని, అనిల్ ముదిరాజ్, ప్రతాప్ రెడ్డి, సురేష్ ముదిరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, బబ్లు, శంకర్ రెడ్డి, రాజు, జి



హెచ్ ఎం సి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి సూపర్‌వైజర్ లోక్‌నాథ్, సిబ్బంది సురేందర్, రామ్‌కీ సిబ్బంది నరసింహ, జి హెచ్ ఎం సి జవాన్ శేఖర్ సిబ్బంది, మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కొంపల్లి జగదీష్, యాదగిరి భాస్కర్




మైలర్‌దేవ్‌పల్లి, జూలై 08(వార్త వేదిక సూర్య):
హైదరాబాద్‌లోని నందిని నగర్‌లో ఉన్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) వారి నివాసంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మరియు యాదగిరి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి స్థానిక నాయకుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు.

స్థాయిలో కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తే, పార్టీ విజయం సునిశ్చితమని పేర్కొన్నారు. నాయకులు తమ వాడలో ప్రజల సమస్యలను తెలుసుకొని పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచేలా పని చేయాలన్నారు. ఈ భేటీలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై చర్చ జరిగినట్టు వారు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మరియు యాదగిరి భాస్కర్ మాజీ మంత్రి కేటీఆర్ తో భేటీ అనంతరం మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామని తెలిపారు. తమ ప్రాంతంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా పని చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై కేటీఆర్ తో చర్చించినట్లు వారు తెలియజేశారు.

## వైభవంగా శ్రీ రుక్మిణి విఠలేశ్వర కళ్యాణ మహోత్సవం

పెద్ద శంకరంపేట, జూలై 08(వార్త వేదిక సూర్య):
పెద్ద శంకరంపేట కేంద్రంలోని రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో ఆషాడశుద్ధ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రుక్మిణి విఠలేశ్వర కళ్యాణం మహోత్సవంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద బ్రాహ్మణ



మంత్రోచ్ఛరాణల మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిరిలో శ్రీ రుక్మిణి విఠలేశ్వర కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది ఈ కార్యక్రమంలో మండల లోని ఆయా గ్రామాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈనెల తొమ్మిదో తారీఖు స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం రథోత్సవం 10వ తేదీన గురు పౌర్ణమి నాడు సామూహిక కుంకుమార్చన సాయంత్రం గోపాల కాలువలు పల్లకి సేవ జరుపబడును కావున ప్రజలు అందరూ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆలయ కమిటీ తెలిపింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాయకులు మహిళ మణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద శంకరంపేట కేంద్రంలోని రుక్మిణి విఠలేశ్వర దేవాలయంలో మాజీ



ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దర్శించుకొని స్వామివారికి వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛవాల చే ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల ప్రజలకు ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు స్వామివారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, ఎర్ర శ్రీహరి సాయిరాం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలి

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేసిన అందెల శ్రీరాముల యాదవ్

మహేశ్వరం, జూలై 08(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్‌లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై గత కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్,ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో కలిసి రోహింగ్యాలు అక్రమంగా పొందుతున్నటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు, సిమ్ కార్డుల వివరాలను సాక్షాదారాలతో బండి సంజయ్ గారికి అందించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకుగాను బండి



సంజయ్‌సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి సమిష్టి కృషితో ముందుకు పోదాం : మధుయాష్కి గౌడ్

ఎల్ బి నగర్, జూలై 08(వార్త వేదిక సూర్య):
దేవాలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తలు కృషి చేస్తూ భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకు నడవాలని టి పిసిసి ప్రచార కమిటీ ఛైర్మెన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి హాజరయ్యారు.

ఆలయ ఛైర్మన్ లక్ష్మణ్ ఈవో ప్రేమ్ కుమార్ స్వాగతం పలకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడారు. ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, భక్తి కార్యక్రమాల నిర్వ హణకు ఆలయాల అభివృద్ధి అవసరమన్నారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్నా తాను అభివృద్ధికీ కృషి చేస్తానని సూచించారు. బోనాల పండుగ సంద ర్భంగా దేవాలయ కమిటీలకు ఈనెల 14న ఎల్బీనగర్ నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ చేపట్టనున్నట్లు వివరించారు. ధర్మకర్తలుగా చెరుకు భవానిశంకర్, సాయికుమార్, బాలకృష్ణ, పార్వతి, తీగుళ్ల యాదగిరి, భరత్ కుమార్ యాదవ్, జాలె వెంకటరెడ్డి, దేవిక, ఉదయశ్రీ, స్వప్న ప్రమాణ స్వీకారం చేశారు.



## మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన అధ్యక్షుడిగా తడక నరసింహ

- జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తుంది
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు

మహేశ్వరం, జూలై 08(వార్త వేదిక సూర్య):
టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు.మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

### టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీ

టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ, కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్, మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్, మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు, చండీశ్వర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం ఆగదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్





**భువనగిరి, జూలై 08 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో 25 సంవత్సరంలో నిరుపేదలందరికీ 125 మందిని ఎంపిక చేసి వాళ్ళందరికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు.ఇప్పటికే 20 సంవత్సరాలు అయింది అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు, పోరాటం చేసినారు.

ఆ భూమిని చదును చేస్తాం అని చెప్పారు కానీ ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదు .అందుకే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అందరు కూడా పేదలందరు కూడా పట్టా సర్టిఫికెట్లు ఉన్నవాళ్లు గుడిసెలు వేసుకున్నారా, అలాగే పేదవాళ్లు ఇంటి జాగా లేనివారు వాళ్ళందరూ కూడా వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు అయితే ఈ సందర్భంగా తాసిల్దార్ గారు ఈరోజు వచ్చారు పోలీసు యంత్రాంగం వచ్చింది. స్థలాలు సాధించేంత వరకు మేము గుడిసెలోనే ఉంటామని చెప్పారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు చర్చలకు రండి అని చెప్పడం జరిగింది ఇంట్లో ఇళ్ల స్థలాలు పేదల యొక్క హక్కు కుటుంబ అవసరాలు పెరుగుతున్నాయి పేదల కుటుంబాలు 20 సంవత్సరాలకు పట్టా సర్టిఫికెట్ ఇస్తే ఇప్పటివరకు ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కిరాయి ఉన్నటువంటి పరిస్థితులు చాలామంది ఆవేదన ఉంది. మా కుటుంబంలో చనిపోయిన కూడా కిరాయి ఇళ్లల్లో ఉంచట్లేదు అని అన్నారు చాలా తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు. అందుకే స్థానిక ఎమ్మెల్యే గారు కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలి ఇక్కడ పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా ఎమ్మెల్యే గారు తగిన ప్రయత్నం చేయాలి అలాగే జిల్లా కలెక్టర్ గారు కూడా ఈ స్థలా న్ని సందర్శించాల్సింది మీ విజ్ఞప్తి చేస్తున్నాం. న్యాయమైనటువంటి విషయంలో మీరందరూ కూడా ప్రభుత్వ సహకరించాలి లేదనుకుంటే సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కల్లూరి నాగమణి, నాయకులు బర్ల వెంకటేష్ వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, కొత్త లలిత, దొడ్డి శంకర్, కలమ్మ అరుణ వరలక్ష్మి మంజుల, లింగంసుజాత, వడ్డెబోయిన వెంకటేష్ ఈర్ల రాహుల్ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గీతవృత్తి ప్రమాదంలో మరణించిన గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియను అమలు చేయాలి

## -గీత పనివారాల సంఘం జిల్లా సమితి సమావేశంలో గీత సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణంగౌడ్ డిమాండ్.






**మోత్కూరు,జూలై 08(వార్త వేదిక సూర్య):** గీత వృత్తిలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి తాకాల మృతి చెందిన గీతా కార్మికుల కుటుంబాలకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన 10 లక్షల ఎక్స్ గ్రేషియా రూపాయల భీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని గీతా పనివార్ల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మోత్కూరులో కె.ఆర్. భవనంలో గీతా పనివారాల సంఘం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ముందు గీత పని వారాల సంఘం జెండాను నాగభూషణం ఆవిష్కరించగా దివంగత మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని నారాయణ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వృత్తిపై ఆధారపడి 2 లక్షల పైగా గీతా కార్మికులు జీవిస్తున్నారని , వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. గీత వృత్తిని పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్న తరుణంలో దివంగత మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని తీసుకెళ్లి గీత పరిరక్షణకై ఉద్యమాలు నిర్వహించడంతో ధర్మ బిక్షం చొరవతోనే గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ను 2000 రూపాయలు నుండి 5000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. గీతా వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది గీత కార్మికులకు వన పెంపకాలను పెంచుకొనుటకు జీవో 582 ప్రకారం ప్రతి గీత సొసైటీ కి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. జిల్లాలోని భువనగిరి మండలం నందనం గ్రామంలో గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన నీరా ప్రాజెక్టు కు గీతా వృత్తి పోరు సాగించిన మాజీ ఎంపీ దివంగత బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ పేరును నామకరణం చేయాలన్నారు. ఈత, తాటి చెట్ల వనాలను పెంచడానికి నీటు సదుపాయాలను ఆయా ప్రాంతాల్లో బోరు వేయించాలన్నారు. రాష్ట్రస్థాయిలో స్కిల్ యూనివర్సిటీ పెంపొందించి నేటి గీతా కార్మికుల యువతకు గీత వృత్తి పై అవగాహన పెంచడానికి, పరికరాలలో అధునాతన పరికరాలు ఉత్పత్తికి పెంచడానికి అవగాహన క్లాసులు పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు . గీత కార్మికులకు కల్లుగీయడానికి ప్రతి కార్మికుడికి మోపెడ్ సైకిల్ మోటర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, అదేవిధంగా కార్మికులకు కాటమయ్య మోకు, ముస్తాదు లకు ఈ బిల్లులో పూర్తిస్థాయిలో కార్మికులకు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గీతావృత్తి అభివృద్ధి శాస్త్రీయ దృక్పథాన్ని యూనివర్సిటీ ద్వారా పరిశోధన మార్కెటింగ్ సదుపాయాలను కార్మికులకు అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గీతా పనివారాల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మోత్కూరు గీతా సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు పందుల యాదగిరి, బోలగాని సత్యనారాయణ, ఎర్ర రమేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుండు వెంకటేశం, పులకరపు మల్లేశం, బత్తిని లింగయ్య, తండ యాదయ్య, శీలం వెంకన్న, శ్రీనివాస్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, నాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలలో సఫాయి కార్మికులకు సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 08(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది .రైతు బాంధవుడు పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెప్పారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. వైయస్సార్ జయంతి సందర్భంగా సపాయి కార్మికులకు నూతన వస్త్రాలైన చీరలను పంపిణీ చేసి శాలువులతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగూరి సత్తయ్య యాదవ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరెంటూత్ రమేష్ నాయక్, వీరమల్ల స్వామి గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, జక్కర్తి రాజు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు చిలువేరు అంజయ్య పాల,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి కురుమిద్ద గోపాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,సిలివేరు శంకర్, రేవనపల్లి గోపాల్,ఎర్రోళ్ల ముత్తయ్య, పాశం ధర్మయ్య, ఏపూరి గోపాలు, బలుగూరి శివ,ఎండి వజీత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**నాంపల్లి, జూలై 08(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికులతో కరపత్రాలు పంచుతూ ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారాంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు.

కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నాంపల్లి మండలం లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎదుల్ల ప్రమీల, సుజాత, అరుణ, పార్వతమ్మ, వెంకటయ్య సైదుల్నులు పాల్గొన్నారు.

# బిఎల్ఓలకు శిక్షణ : భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి





**భూదాన్ పోచంపల్లి, జూలై 08(వార్త వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని భువనగిరి ఆర్. డి ఓ. కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బిఎల్ఓల కు ఓటర్ల నమోదుపై శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని , మరణించిన వారి పేర్లను జాబితా నుంచి క్షుణ్ణంగా పరిశీలించి తొలగించాలన్నారు. కొత్తగా వచ్చిన యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా భోగస్ ఓటర్లను గుర్తించి తొలగించాలన్నారు. 1200 ఓట్లు పైచిలుకగా ఉంటే రెండుగా చేసి బూతులు ఏర్పాటు చేయాలని, మండలంలో నాలుగు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు . పోచంపల్లిలో ఒకే చోట 12 పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నా రని ఏదైనా గొడవ జరిగితే అన్నింటి మీద ప్రభావం పడుతుందని , ఒకే చోట 5 పోలింగ్ స్టేషనుల కన్నా మించి ఉండరాదని పేర్కొన్నారు. కాలనీలో ప్రభుత్వ పాఠశాల, కమ్యూనిటీ భవనాలను పోలింగ్ స్టేషన్ కు వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం చేసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ ఐలు గుత్తా వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**వలిగొండ, జులై8 (వార్తావేదిక సూర్య):** మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్తు, నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందించే విధంగా ఆరోగ్యశ్రీ, నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యను అందించి ఆత్మగౌరవంతో నిలబడడానికి ఫీజు రియంబర్స్మెంట్ తదితర ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సామాన్య ప్రజల కళ్ళల్లో ఆనందం చూసిన ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారన్నారు. కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నా తల్లగూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ, కాసుల వెంకన్న, మైసొల్ల ప్రవీణ్, పులిపలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూలై 08(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు




లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, నాయకులు కీర్తి సంజీవ, నల్ల నగేష్,కొమ్ము లక్ష్మణ్, ఏ జస్,నవీన్, అరుణ్, శ్రీకాంత్, మహేష్ ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలించిన సిడిపిఓ

**వలిగొండ, జూలై 08(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ రామన్నపేట ప్రాజెక్టు అధికారి వెంకటరమణ రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారుల బరువును పరిశీలించారు. అదేవిధంగా కేంద్రంలోని రికార్డులను చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరినీ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని, అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాపోలు సునీత, ఆయా పుష్పమ్మ పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 04/07/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,21,926/-**

**శ్రీ స్వామి వారికి 950 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 47,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 66,500/- |
| కైంకర్యములు | - | 1,600/- |
| సుప్రభాతం. | - | 9,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 62,700/- |
| వ్రతాలు | - | 28,800/- |
| వాహన పూజలు | - | 7,900/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 13,000/- |
| పాతగుట్ట | - | 23,140/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,23,000/- |
| యాదఋషి నిలయం | - | 50,354/- |
| సువర్ణ పుష్పార్చన | - | 10,100/- |
| శివాలయం | - | 45,000//- |
| శాశ్వత పూజలు | - | 15,000/- |
| పుష్కరణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 6,42,520/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 39,878/- |
| ప్రసాద వితరణ | - | 10,000/- |
| గోశాల | - | 41,645/- |
| ఇతరములు | - | 1,180/- |

Mana Yadadri
మన యాదాద్రి



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## నేటి జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**మోత్కూరు, జూలై 08(వార్త వేదిక సూర్య):** జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సి.ఐ.టి.యు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26,000 రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెన్షన్ లను సమగ్ర సామాజిక భద్రతలో అందరినీ భాగస్వామ్యం చేయాలని, నెలకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, ఆ సంఘటిత కార్మికులు,వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులను సామాజిక భద్రత కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సి.ఐ.టి.యు. మండల నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, వెతుకు అంజయ్య, షేక్ శ్రీను, కూరెళ్ళ కృష్ణ, నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

## పేదల గుండెలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడు

**మోత్కూరు జూలై 08 (వార్త వేదిక సూర్య):** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా సమర్థవంతంతో పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెలలో చిరస్మరణీయుడని ఏ.పీ. ఐ.డీ.సీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని



రామచంద్రు గౌడ్ అన్నారు. మంగళవారం నాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అర్హులైన అందరికీ రేషన్ కార్డుల అందించడంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసరాలు వస్తువులు అందించడంతోపాటు ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేందుకు 108 అంబులెన్స్, 104 వాహనాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల మనస్సులో చిరస్థాయిలో నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు.
ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్,బాలెంల మధు ,గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, అన్నెపు నర్సింహా,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ,పోలినేని స్వామి రాయుడు, సోషల్ మీడియా ఇంచార్జులు శేఖర చారి,,బందెల రవి, పురుగుల యాదగిరి, సురేష్ చారి, ఉయ్యాల అంజయ్య, గౌలుసుల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరిలో జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మోత్కూరు, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
ఈనెల 14 తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతులమీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుట్టం లక్ష్మీ నర్సింహ్మా



రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ కోరారు. మంగళవారం నాడు మోత్కూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, సర్పంచ్ సి.హెచ్ అంజయ్య, మాజీ మున్సిపల్ కో..అప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, స్వామి రాయుడు, నాయకులు బద్ధం నాగార్జున రెడ్డి, ఉయ్యాల అంజయ్య, అన్నెపు పద్మ, , బుర్ర యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మోత్కూరు, జూలై 08(వార్త వేదిక సూర్య):** తడి, పొడి హానికరమైన చెత్తను వేర్వేరు చేసి పరిశుభ్రంగా పాటించడమే కాకుండా జిల్లాలో మోత్కూరు మున్సిపాలిటీ”ని ఆదర్శంగా తీర్చి దిద్దుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ కోరారు మంగళవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ 6వ, వార్డు పరిధిలోని అరేగూడెం గ్రామంలో తడి, పొడి హానికరమైన చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ తడి, పొడి



హానికరమైన చెత్తను వేర్వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, వార్డు అధికారి రమేష్, ఆర్.పి.లు, పారిశుద్ధ్య సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గో న్నారు.

# మత్స్య కార్మికుల సొసైటిలకు ఉచితంగా చేపపిల్లల్ని పంపిణి చేయాలి

**మోత్కూరు, జూలై 08(వార్త వేదిక సూర్య):**
మత్స్య కార్మికుల సోసైటీలకు ప్రభుత్వం ఉచిత చేపపిల్లల్ని పంపిణి చేయాలని పాలడుగు మత్యసోసైటీ ఉపాధ్యక్షులు వెండి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మంగళవారం నాడు మత్స్య కార్మికుల సోసైటీ సంఘం సమావేశంలో పాల్గోని ఆయన మాట్లాడుతూ టెండర్ల ద్వారా కాకుండా మత్స్య సోసైటీల ద్వారా మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేయాలని కోరారు. మత్స్య పరిశ్రమలో మధ్య దళారీలకు తావులేకుండా మత్స్య సోసైటీల స్వయం సంవృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణి చేస్తుందని,కానీ..ఈ పథకం అమలులో జరుగుతున్న లోపలవల్ల నిజమైన మత్స్య కారులకు లబ్ధిచేకూర్చడం లేదని ఆందోళన వ్యక్తం



చేశారు. దళారీ మధ్య విధానం పోవాలని ఏర్పడిన ఈ పథకాన్ని తిరిగి టెండర్ల ద్వారా మళ్ళీ దళారీల ద్వారానే ఈ పథకం అమలు చేయడం ద్వారా అవినీతి జరుగుతుందని అన్నారు. బోగస్ వ్యక్తులు సంస్థలు టెండర్లు దక్కించుకొని మత్యశాఖ అధికారులకు, సోసైటీ పాలకవర్గాలను మభ్యపెట్టి నాశిరకం చేపపిల్లలను వదులుతున్నారని, ఫలితంగా తక్కువ సైజులో అవి పెరుగుతున్నాయని యాదగిరి విమర్శించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఈ పథకం పై ఏలాంటి ప్రకటన రాలేదని బడ్జెట్ లో నిధులను కూడా కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉచిత చేపపిల్లల పంపిణి పథకాన్ని ప్రకటించాలని, టెండర్ల ద్వారా కాకుండా నేరుగా సోసైటీ ఖాతాల్లో నగదు జమచేసి మత్యకారులు లబ్ధిపొందేలా చర్యలు చేపట్టాలని కోరారు ఈ సమావేశంలో మత్స్య కార్మిక సంఘం గ్రామ నాయకులు పిట్టల చంద్రయ్య, బరిగేల సూర్యనారాయణ, బరిగేల పుల్లయ్య, వెండి రజనికాంత్, పిట్టల ముత్తయ్య, నిమ్మల సురేష్, వెండి, లచ్చయ్య, వెండి నాగరాజు, బరిగేలమహేష్, జోర్క బాను, దుడ్డు రాము తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాల సంఘం చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**వలిగొండ, జూలై 08(వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల పాల సంఘం నూతన చైర్మన్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి మల్లం కిష్టయ్య గౌడ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారి సమస్యల పైన ప్రభుత్వాన్ని నిలదీసి పాల ఉత్పత్తిదారులకు రావలసిన రాయితీలను పొందడానికి కృషి చేయాలని అన్నారు అనంతరం నూతన చైర్మన్‌ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కల్కూరి రాములు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్, మాజీ చైర్మన్ బూడిద పాపయ్య, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, గట్టు పాపయ్య, మందుల కృష్ణ, మారబోయిన పరశురాములు, కడవేరి యాదగిరి, పాల సంఘం డైరెక్టర్లు గుండు లక్ష్మమ్మ, బూడిద



రామచందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బూడిద స్వామి, పిట్టల కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, యూత్ అధ్యక్షులు మల్లం నరేష్, నాయకులు ఉక్కుర్తి యాదయ్య, బూడిద రాజ్ కుమార్, ఎడవెల్లి రవి, పరకాల దశరథ, బూడిద రాజు, బత్తెపు రవి, మండల సోషల్ మీడియా కన్వీనర్ కూచిమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి

### -బా.జ.పా.మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ డిమాండ్

**మోత్కూరు, జూలై 08(వార్త వేదిక సూర్య):**
దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలల్లో కుటుంబ యజమాని మరణిస్తే కేంద్ర ప్రభుత్వం 20వేల రూపాయలు అందజేస్తుందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన మండలంలోని పాలడుగు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం కోసం కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2017 సం..లో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ ఎన్ ఎఫ్.బి.ఎస్.స్కీంను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల అనేక బాధిత కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని ప్రస్తుతం ఇచ్చే 20000 రూపాయలు బెనిఫిట్ అమౌంట్ రూ.50,000/- పెంచాలని కోరుతూ ప్రదాన మంత్రి కి ఆన్ లైన్ గ్రీవెన్స్ పిటిషన్ ( వినతి పత్రం) లో పంపించినట్లు మధు సూదన్ చెప్పారు.

పేదల సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నా పథకాలను కొన్నిం టిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటంలో జాప్యం ఏమిటో సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నింటిని రాష్ట్రంలో అమలు చేయడంతో పాటు ప్రధానంగా ఈ ఎన్.ఎస్.బి.ఎఫ్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు పైళ్ల సతీష్ , వేముల దశరథ కార్యదర్శి బత్తిని సతీష్, మండల నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, చింతల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

**రామన్నపేట, జూలై 08(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారి నరక కూపాలుగా మారుతున్న రోడ్లను వెంటనే ఆర్ & బి అధికారులు పర్యవేక్షించి మరమ్మతులు చేయాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన మంగళవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత సంవత్సరం కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మనబోలు వేములకొండ రోడ్లలో బస్సులు పునరుద్ధరించాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. అన్ని ప్రధాన రూట్లలో రోడ్లు ధ్వంసం అయితే ఆర్ అండ్ బి అధికారులు నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు తప్ప కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయడానికి కూడా ముందుకు రావడంలేదని ఇప్పటికీ ఏ ఒక్క దగ్గర కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవని అన్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు రూటు



మరియు కక్కిరేణి రుట్లలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయని ఆ రోడ్లను చూసి కనీసం గ్రామాల్లోకి బస్సులు కూడా రావడం లేదని వాపోయారు. వెంటనే అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి బస్సులు పునరుద్ధరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్న బోయిన విజయభాస్కర్, గౌరిగెసోములు, బావండ్ల పల్లి బాల రాజు, నాగటి ఉపేందర్,గాదె నరేందర్,ఎండి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించాలి

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 8(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో చందంపేట మండలంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికై జిల్లా అందనపు కలెక్టర్, ఆర్డీఓ మరియు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యను జఠిలం చేయవద్దని ఆటవీశాఖ అధికారులకు సూచించారు. దేవరకొండ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పోగిళ్ళ,కంబాల పల్లి గ్రామ రైతులు సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కానీ ఎంపిడిఓ కార్యాలయంలో గాని ఇందిరమ్మ ఇండ్ల పైన, కళ్యాణ లక్ష్మి లో దోపిడికి పాల్పడితే సొంత పార్టీ వారైన ఉపేక్షించోదు అని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జెయింట్ కలెక్టర్ జె.




శ్రీనివాస్, ఆర్డీవో రమణా రెడ్డి, ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు మరియు వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అను బంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్

**మోత్కూరు,జూలై 08(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని,, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఈ మేరకు ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల శాఖల ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు జిల్లాలో ముఖ్యంగా మోత్కూరు మండల కేంద్రాల్లో ప్రైవేట్ విద్యా సంస్థలలో ఏలాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, పెన్నులు, షూ, టై, బెల్ట్ వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని ఆరోపించారు. జీవో 1,10,92,42.. లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి,, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ, గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు కార్పోరేట్ స్థాయిలో తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని....ఇది విద్యను వ్యాపారంగా మలిచే దిశగా తీసుకెళుతోందన్నారు. త ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతుందని. ఇప్పటికైనా అధికారులు వెంటనే మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలల




పనితీరుపై త్వరలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని శాంతికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మోత్కూరు మండల కార్యదర్శి రాంపాక చందు ,నాయకులు చిప్పలపల్లి చరణ్ ,ఇటికాల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు









# పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్స్ & స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్**

**18 నెలల నుంచి పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు**

**ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మెస్ కాస్మోటిక్ బిల్లులు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి**

**ఫీజుల విడుదల కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం: ఎస్ఎఫ్ఐ**

**దేవరకొండ, జూలై 8(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8400 కోట్ల కు పైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ పట్టణ కేంద్రంలో 800 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాలకు పిలుపునిస్తామని ఆయన అన్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 8(వార్త వేదిక సూర్య):** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి,తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన నివాసంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు



నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ గారు చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. రైతులకు ఉచిత విద్యుత్ కావచ్చు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ గారు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువుల నిల్వలు ఉన్నాయి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ,జూలై 8(వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి ధరలకు మించి ఎరువులను అమ్మినా లేదా ఇతర ఎరువులతో లింకు పెట్టినా అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువులు సరిపోయి నంతగా నిల్వలు ఉన్నాయని, అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని అన్ని మండలాలలో తగినంతగా ఎరువుల నిలువలు ఉన్నాయని , ఈ నెలాఖరు వరకు ఎలాంటి ఎరువుల కొరతలేదని ,జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతిరోజు 9000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. అంతేకాక జూలై 15 నుండే ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రైవేటు ఎరువుల డీలర్లు లేదా ఇతరులు ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, యూరియా ఇతర ఎరువులు అమ్మేందుకు ఇతర ఎరువులతో ఎట్టి పరిస్థితులలో లింకు పెట్టవద్దని, ఎవరైనా అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాలలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాల ను విడుదల చేశారు.

# నల్లగొండలో హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు ప్లాట్లు

**చదరపు గజం రూ.28,500కు కొనుగోలు - సుమారు రూ.9 కోట్ల ఆదాయం**

**నల్లగొండ, జూలై 8 (వార్తా వేదిక సూర్య):** నల్గగొండ– దేవరకొండ రోడ్ హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ ఐజి, ఎంఐజి ప్లాట్లు మంచి ధరతో హ్యాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మంగళవారం నిర్వహించిన వేలంలో 21 ప్లాట్లు అమ్ముడయ్యాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ. 8,97,48,600/-(సుమారు 9 కోట్లు), మేర ఆదాయం వచ్చింది. వీటిలో పలు ప్లాట్లను నిర్ణయించిన ఆఫ్ సెట్ ధర కంటే దాదాపు రెట్టింపు ధరతో వేలం పాటలో కొనుగోలు చేశారు.హెచ్ ఐ జి , ఎంఐజికి చెందిన 27 ప్లాట్ల విక్రయానికి హౌజింగ్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో భాగంగా నిర్వహించిన వేలం పాటలో అధిక సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. చదరపు గజానికి హెచ్ఐజి ప్లాట్ కు రూ.15 వేలు,




ఎంఐజి స్థలానికి రూ.13 వేలుగా ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా హెచ్ ఐ జి ప్లాట్ ను గరిష్టంగా రూ.28,500 ధరకు కొనుగోలు చేశారు. మరో రెండు హెచ్ ఐజి ప్లాట్ల ను కూడా నిర్ధేశిత ఆఫ్ సెట్ ధర కంటే అధికంగా రూ. 25,500 కు, రూ. 24,000 లకు వేలం పాటలో కొనుగోలు చేశారు. ఎంఐజి ప్లాట్ల విషయంలో 220 చదరపు గజాల ప్లాట్ గరిష్టంగా 23,500 వరకు ధర పలికింది. అన్ని ప్లాట్లకు కూడా కనీస ధర కంటే అధికంగానే చెల్లించి కొనుగోలు చేయడం విశేషం. ఇలా మొత్తం మీద ఈ కాలనిలో 4660 చదరపు గజాల విస్తీర్ణంలోని వివిధ రకాల ప్లాట్లను విక్రయించగా, సగటున ఒక్కో చదరపు గజం స్థలానికి రూ.19,069 ధర పలికింది.

# ఇందిరమ్మ ఇండ్లలో దోపిడికి పాల్పడితే ఉపేక్షించేది లేదు


**ఆర్థిక ఇబ్బందులతో ఎవరు వైద్యసేవలు కోల్పోకూడదన్నదే మా ప్రజా ప్రభుత్వం**

**ప్రజల సంక్షేమాన్ని ముందుపెట్టి ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్తున్నా**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూలై 8(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన 427మంది లబ్ధిదారులకు 1,71,39,000.00 రూపాయల విలువ గల చెక్కులు మరియు ప్రభుత్వ నుంచి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భారంగా మారిన వేళ, ఈ సహాయం ఎంతో అవసరమవుతోంది.దేవరకొండ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యాన్ని కోల్పోకూడదన్నదే నా లక్ష్యం అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరట. వైద్యానికి అవసరమైన నిధులు లేక అవస్థలు పడుతున్న వేళ ప్రభుత్వం ఇచ్చిన ఈ సాయం మరపురాని మేలు అని హర్షం వ్యక్తం చేశారు.




ఈ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి ఉన్న అనురాగాన్ని, సేవాభావాన్ని మరోసారి ప్రతిబింబించింది అని అన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

అనంతరం పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు (పత్య తండా) రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 30మందికి నష్టపరిహారం చెక్కులను అందజేయడం జరిగింది. భూ నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల అధికారులు, గ్రామస్థాయి నాయకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో అవినీతి పర్వం

**దేవరకొండ నియోజకవర్గం పాఠశాలల్లో విచారణ జరిపించాలి**

**బాధ్యతలేర్చని ఉపాధ్యాయులు - మౌనంగా ఉన్న విద్యా శాఖ అధికారులు!**

**గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ & విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ ఆగ్రహం**



**దేవరకొండ, జూలై 8(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పూర్తిగా క్షీణిస్తున్న దృశ్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండగా, వాస్తవానికి విరుద్ధంగా పెద్ద సంఖ్యలో హాజరు నమోదు చేయడం, మధ్యాహ్న భోజనం, బిల్లు ఖర్చులు, నిధుల వినియోగం వంటి అంశాలలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి.

ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరుకాకపోవడం, విద్య బోధనలో నిర్లక్ష్యం వహించడం, పాఠశాల వాతావరణాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం వంటి ఘటనలు జిల్లాలో అనేక చోట్ల వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా విద్యా శాఖ అధికారులు అయిన డీఈఓ, ఎంఈఓలు ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. పాఠశాలలు విద్యా గదులుగా కాకుండా, నిధుల దుర్వినియోగ కేంద్రాలుగా మారుతున్నాయి.

బడిపంతులు విధులు విస్మరిస్తూ, స్కూల్‌లో అసలు బోధనే జరగని పరిస్థితి నెలకొంది.

తల్లిదండ్రులు, స్థానికులు చేసే ఫిర్యాదులు అధికారుల టేబుళ్లపై పడి నిశ్చలంగా మిగులుతున్నాయి.

ఈ పరిస్థితులపై నేను గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. బడిపంతుల నిర్లక్ష్యం విద్యార్థుల జీవితాలను చిద్రముచేస్తోంది. ప్రభుత్వం విద్యపై ఖర్చు చేస్తున్న నిధులు అవినీతికి గురవుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోతున్నారు.. ఇది వ్యవస్థా వైఫల్యం – తక్షణ చర్యలు తీసుకోకపోతే విద్యార్థుల భవిష్యత్తే పతనమవుతుంది. ఆయనకు అన్నారు అదేవిధంగా

## మా ముఖ్య డిమాండ్లు

దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు జరపాలి.

స్కూల్ హాజరు పట్టికలు, విద్యార్థుల లెక్కలు, బిల్లు ఖర్చులపై ప్రత్యేక ఆడిట్ చేయాలి.

హాజరు లేకుండా జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఎంఈఓ, డీఈఓ స్థాయి అధికారులపై విపుల విచారణ జరిపించాలి.

గ్రామీణ పాఠశాలల్లో విద్యా హక్కులను రక్షించేందుకు పబ్లిక్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి.

ఇది మౌనంగా చూసే పరిస్థితి కాదు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రజలందరిదీ.

గిరిజన సంక్షేమ సంఘం & విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున మేం ఈ సమస్యపై ఉద్యమానికి సిద్ధంగా ఉన్నాం.

విద్యను వ్యాపారంగా మార్చిన వారిని బహిరంగంగా ఎదుర్కొంటాం అని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.

# ప్రతి పేదవాడి ఇంటి కలను నెరవేర్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం..

**పేదవాడి ఇంటి కల నెరవేర్చే దిశగా బడ్జెట్‌లో 22,500 కోట్లు కేటాయించిన ప్రజా ప్రభుత్వం.**

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూలై 8(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ మండల పరిధిలోని తెలుగుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పేదల ఇంటి కలను నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఈ రోజు మా ప్రజా ప్రభుత్వం ఆ కలను సాకారం చేస్తోంది అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాలలో 93 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించగలగడం



మాకు గర్వకారణం.
ఇందిరమ్మ ఇళ్ల కోసం కేవలం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు.
ప్రతి పేద కుటుంబానికి ఇంటి కల నెరవేర్చేలా మొదటి దశలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం అని అన్నారు.
పేద కుటుంబానికి రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాల ఇలా



అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అని అన్నారు. ఇవన్నీ రాష్ట్రంలో సమాజసమానత కోసం మేము తీసుకుంటున్న చర్యలు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలుగా మారుతున్నాయి. ఒక మనసున్న ప్రభుత్వం ఎలా ఉండాలో మా ప్రభుత్వం స్పష్టంగా చాటి చూపుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ,జూలై 8(వార్తా వేదిక సూర్య):**
రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా ? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా, రోగులతో పాటు, వారి భర్తలు,బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు.



ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ కేజీబీవీనీ సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం ,తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్



సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి,ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు ఉన్నారు.

# నారాయణదాసు ఉష కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, జూలై 8(వార్తా వేదిక సూర్య):**
పీఏ పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త శ్రీఎంశే నారాయణదాసు ఉషయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకొని పీఏ పల్లి లోని వారి స్వగృహానికి దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మండల నాయకులతో కలిసి పీఏ పల్లి ఊశయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించినాడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుమారుడు నారాయణ రవి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గణపురం శంకర్, పీఏ పల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ముత్తయ్య, నారాయణదాసు లాలయ్య, బొల్లిగొర్ల కోటేష్ యాదవ్, ధర్మాపురం బిక్షమయ్య, ఎన్ .రవి,పేర్ల లక్ష్మయ్య, సంకు శ్రీనివాస్ రెడ్డి, నారాయణదాసు రవి, ధర్మాపురం మల్లేష్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుని కలిసిన నాయకులు

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎం రామచందర్ రావు ను ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బు బిక్షపతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. పులమాలలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపెల్లి ప్రతాప్, బిజెపి సీనియర్ నాయకులు మిరియం బాబురావు, మహిళా నాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు


**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి ఖయ్యూం, బోయ రామచందర్, నల్ల నరసింహ, సుర్వి నరసింహ, ఆవుల యేసు యాదవ్, కంచర్ల జంగయ్య, మహమ్మద్ చాంద్ పాషా, ముత్యాల గణేష్ కుమార్, ప్రభాకర్, బుచ్చి రాములు, ఆవుల అంజిబాబు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన అయోధ్య యాదవ్

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ తన జన్మదినం సందర్భంగా మంగళవారం




మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయోధ్య యాదవ్ కు మాజీ మంత్రి హరీష్ రావు శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొచబోయిన శ్రీహరి యాదవ్, ఏడుమేకల అశోక్ యాదవ్, మేకలు శ్రీనివాస్ యాదవ్, మేకల వెంకన్న యాదవ్, జంగయ్య యాదవ్, జాల వెంకటేశ్ యాదవ్, ముద్దం మహిపాల్ యాదవ్, ఈడుదుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే కార్మిక సమ్మెకు ఐలు మద్దతు

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఖండించిన ఐలు రాష్ట్ర ఉపాధ్యాక్సులు మామిడి వెంకట్ రెడ్డి

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):** జూలై 9న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాపిత సమ్మెకు అల్ ఇండియా లాయర్ యూనియన్ ఐలు సంపూర్ణ మద్దత్తు ప్రకటించడం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు 100 కు పైగా ఉన్న కర్మిక చట్టాలను నాలుగు లేబర్ కొడులుగా చేయడం కర్మిక హక్కులను హరించడమే అని అయన అన్నారు వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వాణిజ్య సంస్థలలో రోజుకు 10 గంటలకు తగ్గకుండా పని చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతిస్తూ జి ఓ ఇవ్వడాన్న వ్యతిరేకించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బోల్లేపల్లి కుమార్,ఉపాధ్యక్షులు తాడక మోహన్, పాల్వంచ జగత్, ఎండ్ నేహల్, సహాయ కార్యదర్శుల సీసా శ్రీనివాస్, సుదగాని శ్రీహరి, చింతల రాజశేఖరరెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణగిరి వాసి వక్కల వెంకటస్వామికి డాక్టరేట్ అవార్డు

**హనుమకొండ, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
హనుమకొండ జిల్లాలోని నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకటస్వామికి విశిష్ట గౌరవంగా డాక్టరేట్ అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలకు పైగా ప్రజల సమస్యలను సమర్థవంతంగా వెలికి తీసే నిబద్ధతతో జర్నలిస్టుగా, సంపాదకునిగా పనిచేస్తూ సామాజిక హితాన్ని లక్ష్యంగా చేసుకొని సేవలందిస్తున్నారు.



వెంకటస్వామి అనేక సంవత్సరాలుగా తనకు అందిన సమాచారాన్ని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, అవినీతి, అక్రమాలపై స్పష్టమైన వైఖరితో శబ్దం లేని వేదనకు స్వరం లాంటి పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న పత్రిక, వార్తా వ్యవస్థలు నిస్వార్థంగా ప్రజల తరపున నిలబడి ధైర్యంగా సమస్యలను వెలికి తీయడంలో ముందుండుతున్నాయి. కేవలం జర్నలిజంతోనే కాక, "నా వివేకం" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనాథలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు తనవంతుగా సేవలందిస్తూ, తన సామర్థ్యాన్ని మానవత్వ సేవకే అంకితం చేశారు. విద్యా సామగ్రి, దుస్తులు, ఆహార సరఫరా సహా ఇతర అవసరాల విషయాల్లో సహకారం అందిస్తూ నిస్వార్థ సేవా మార్గంలో పయనిస్తున్నారు. యువతలో సామాజిక చైతన్యం కలిగించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. వారి మాటలు, ఆచరణలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

ఈ సేవలను గుర్తించి, అమెరికాలోని డెలివేర్ రాష్ట్రానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు వక్కల వెంకటస్వామికి గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చిన అతిథుల సమక్షంలో వైస్ ఛాన్సలర్ కే.వెంకటేష్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందించారు.

వెంకటస్వామి చేసిన సేవలు గ్రామీణ ప్రాంతాలలో ఆదర్శంగా




నిలుస్తున్నాయి. ఒక పక్షపాత రహిత ప్రజాప్రతినిధిగా, సామాజిక సేవా పథంలో అగ్రగామిగా ఆయన చేసిన కృషికి గౌరవంగా లభించిన ఈ పురస్కారం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభినందించారు.




# నిజామాబాద్‌లో మెరిసిన తార

**నిజామాబాద్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
నిజామాబాద్‌లో ఏకాధి సిల్వర్ జ్యువెలరీ కొత్త షోరూమ్‌ని ప్రముఖ నటి, టెలివిజన్ హోస్ట్ అనసూయ భరద్వాజ్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తో కలిసి నిజామాబాద్‌లో ఏకాధి సిల్వర్ జ్యువెలరీ యొక్క షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ, "వారసత్వం, హస్తకళను ప్రోత్సహించే వాటిలో భాగం కావడం ఎల్లప్పుడూ సంతోషా న్నిస్తుంది. ఏకాధి సిల్వర్ జ్యువెలరీ సంప్రదాయం, ఆధునిక డిజైన్‌ల యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తోంది, ఇది వెండి ఆభరణాల ప్రియులందరికీ వన్-స్టాప్ గమ్యస్థానంగా మారుతుంది.ష అని అన్నారు. "లాంచ్‌ను పురస్కరించుకుని, ఏకాధి సిల్వర్ జ్యువెలరీ ప్రత్యేకమైన ఆషాడం పండుగ ఆఫర్‌లను అందిస్తోంది, ఇది పరిమిత కాలానికి చెల్లుబాటు అవుతుంది. కస్టమర్‌లు చేతితో తయారు చేసిన వెండి ఆభరణాలు, బహుమతి వస్తువులు, పూజా వస్తువులు, మరిన్నింటిని ఆకర్షణీయమైన ధరలలో అందుబాటులో ఉన్నాయి" అని ఫ్రాంఛైజర్ సంతోష్ అన్నారు.

"రాజమండ్రి మరియు హైదరాబాద్‌లోని తమ స్టోర్‌లు ఘనవిజయం సాధించిన తర్వాత, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లగ్జరీ వెండి ఆభరణాల బ్రాండ్ ఏకాధి తన మూడవ స్టోర్‌ను నిజామాబాద్‌లో ప్రారంభించడం ఆనందాన్ని ఇస్తుందని ఏకాధి రాచకొండ డైరెక్టర్ వేణు తెలిపారు.

# ఆరోగ్యంగా ఉండడం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తెలిపారు. పురపాలక సంఘం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హొమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని సూచన చేయడం, ప్లాస్టిక్‌ను వాడకూడదని వార్డు ప్రజలకు వివరించారు. అందరిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి లు, సిబ్బంది పాల్గొన్నారు.

### వార్డులలో ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన కమిషనర్

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేయాల్సినవారు తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని, ఆర్థికపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్లకు అవకాశం ఇస్తారని, 1వ, 2వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి



మాట్లాడటం, వారికి తగిన సూచనలు చేస్తూ, ఇంటి నిర్మాణ పురోగతిని సంబంధిత వార్డ్ ఆఫీసర్ తో కలిసి పరిశీలించారు.

### ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట రామిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రతి వార్డ్ ఆఫీసర్‌తో వార్డుల వారిగా పురోగతిని కోరుతూ వారికి ఇచ్చిన ఇండ్లను పూర్తిచేయాలని తగు సూచనలు, సలహాలు చేస్తూ నూరు శాతం నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, వార్డుఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### నాంపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గాలెంక ఇందిరకు ఘనంగా సన్మానం

**నాంపల్లి, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
నాంపల్లి మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఐకెపి సెంటర్ నిర్వహించిన మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరకు, ఘనంగా ఏపీఎం వినోద్ కుమార్ దృశ్యాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో పనిచేయడం ద్వారా విజయాలు అందుతాయి అన్నారు. మహిళా శక్తి పాలసీ 2024 మహిళ సాధికారత సమగ్రదుపథం. కార్యక్రమాలు ముందుకు తీసుకపోతున్నట్టు తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీలు, వి బి కే లు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ సత్యనారాయణ,, సీసీ నాగమ్మ, సీసీ సత్యం , సీసీ సావిత్రి,, సీసీ శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులపై సమీక్ష

### ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

### మండల ప్రత్యేక అధికారి రవీందర్

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని చౌటుప్పల్



మండల ప్రత్యేక అధికారి పి రవీందర్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఇంద్రమ్మ ఇండ్లు పై సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర రిపోర్టులు పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో బిల్లుల చెల్లింపుల పట్ల లబ్ధిదారులకు పూర్తి అవగాహన కలిగించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్, మండల పంచాయతీ అధికారి ఊట్కూరి అంజిరెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్‌లో యూరియా నిల్వలు తనిఖీ

### రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉంది : ఏడీఏ వెంకటేశ్వరరావు

**చౌటుప్పల్, జూలై 08 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పి ఎస్ సి ఎస్‌లో యూరియా, ఇతర ఫెర్టిలైజర్స్ స్టాకును మంగళవారం ఏడిఏ వెంకటేశ్వరరావు, చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపులో స్టాకు నిల్వ, ధరల పట్టిక బోర్డు, ఇతర ధ్రువీకరణ పత్రాలు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. చౌటుప్పల్






మండలంలోని రైతులకు సరిపోయేంత యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, యూరియాని సింగిల్ విండో సొసైటీలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఈ సీజన్ కి సంబంధించి అవసరం మేరకే యూరియాను వాడుకోవాలని సూచించారు. రైతులు ఫర్టిలైజర్ కొనేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్ వెంట తీసుకురావాలని కోరారు.

## గౌరి శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 8(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ 7వ వార్డుకు చెందిన గౌరి శ్రీనివాస్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో గౌరి శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
09, జులై 2025

# రాజమౌళి..మహేశ్ బాబు సినిమాపై కనిపించని ప్రచారం

రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయ కూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పు డల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహే శ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపు తున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు. పూజా కార్యక్రమాలు జరుపుకున్నా, షూటింగ్ మొదలైనా కూడా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పిన రాజమౌళినే చెప్పాలి అన్నట్టుగా.. ఫుల్ స్ట్రిక్ట్‌గా ఉంటున్నాడు మహేష్. కానీ ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి ఏదో ఓ రకంగా ఇండైరెక్ట్‌గా పోస్ట్‌లు పెడుతునే ఉన్నారు, మాట్లాడుతునే ఉన్నారు. దానికి తోడు లీకేజీలు వదలడం లేదు. ఇప్పటి వరకు రాజమౌళి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పింది ఏమైనా ఉందా అంటే? ఆ మధ్య సింహాన్ని బోనులో బంధించా నని, మహేష్ బాబు పాస్‌పోర్ట్ లాక్కున్నాను అంటూ పోస్ట్‌లు చేశాడు.

# హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎలాట్‌ఫామ్ దీని రన్‌టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్ చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.



# విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ అంటూ ప్రచారం

**యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా**



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళు తుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం.



# బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.

## స్పోర్ట్స్ | SPORTS

# లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా?


భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం



మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932 నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే లార్డ్స్ మైదానంలో ఆడిన చివరి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా 2 మ్యాచ్‌లలో గెలిచింది. కాబట్టి ఈసారి కూడా భారత జట్టు నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ముఖ్యంగా 2021లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా చరిత్ర సృష్టించింది. 2021లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడారు. రాహుల్ 134 పరుగులు చేయగా, మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి ఆ గొప్ప విజయాన్ని అందించారు. ఇప్పుడు రాహుల్, సిరాజ్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రాహుల్ సెంచరీ చేసి మెరిస్తే, మహ్మద్ సిరాజ్ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాబట్టి వీరిద్దరి నుంచి లార్డ్స్ మైదానంలో మంచి ఆటను ఆశించవచ్చు. దీని ద్వారా మరోసారి క్రికెట్ కాశీలో మన టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని ఆశిస్తున్నారు. 1986: కపిల్ దేవ్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్ జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించి లార్డ్స్ మైదానంలో మొదటి విజయాన్ని నమోదు చేసింది. లి 2014: మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. లి 2021: విరాట్ కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా అద్భుతమైన ఆటతీరుతో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఇప్పుడు శుభమన్ గిల్ నాయకత్వంలో యువ భారత జట్టు లార్డ్స్ మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. దీని ద్వారా క్రికెట్ మక్కాలో భారత జట్టుకు నాలుగో విజయాన్ని అందిస్తారా అనేది వేచి చూడాలి.

# ఓటమిపై స్టోక్స్ కుంటిసాకులు

ఇండియాతో జరిగిన రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో బర్మింగ్ హామ్ వేదికపై తన ఫస్ట్ ఎవర్ విక్టరీని టీమిండియా నమోదు చేసింది. అయితే మ్యాచ్ ముగిశాక ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఓటమిపై తన అక్కసును వెల్లగక్కాడు. బర్మింగ్ హామ్ పిచ్ ఉపఖండపు పిచ్ ను పోలి ఉందని, అందుకే తాము ఓడిపోయామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. ఉపఖండపు పిచ్ లపై రెగ్యులర్ గా టీమిండియా ప్లేయర్లు ఆడతారని, తమకు అంతగా అలవాటు లేకపోవడంతో తేలిపోయామని పేర్కొన్నాడు. నిజానికి తొలి టెస్టులో అనూహ్య విజయంతో రెండో టెస్టులో విజయగర్వంతో



ఇంగ్లాండ్ బరిలోకి దిగింది. అయితే చక్కని ప్రణాళికతో బరిలోకి దిగిన భారత్ అద్భుత విజయం సాధించింది. తాజాగా ఇలా పిచ్ పై నిందలు వేసి, తమ తప్పు లేదని స్టోక్స్ చెప్పడంపై భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇండియాలో ఓడిపోయినా, ఇంగ్లాండ్ లో ఓడిపోయినా ఉపఖండపు పిచ్ ల వల్లే ఓడామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. నిజానికి బ్యాటింగ్ వైఫల్యంతోనే ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోయింది. కొంతమంది ఆటగాళ్లపై అతిగా ఆధారపడటం, పరిస్థితులకు సంబంధం లేకుండా బజ్ బాల్ తరహా ఆటతీరుతో చతికిల పడింది. తొలి టెస్టులో అరడజనుకు పైగా క్యాచ్ లు జారవిడవడంతోనే ఇంగ్లాండ్ గెలిచింది. క్యాచ్ లు సరిగ్గా పట్టినట్లయితే ఆ మ్యాచ్ లోనూ ఓడిపోయేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక వ్యూహం ప్రకారమే బ్యాటింగ్ పిచ్ లు తయారు చేసి, ఇప్పుడు బొక్క బోర్లా పడటంతో ఆ పిచ్ లను విమర్శించడం సరికాదని హితవు పలుకుతున్నారు.



# మూడో టెస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ!

**లార్డ్స్‌లో జూలై 10న ప్రారంభం**

**లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం**

**భారీ స్కోర్లు కష్టమేనంటున్న నిపుణులు?**

భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌లే హవా కొనసాగించారు. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల వరద పారించారు. చాలా మంది ఆటగాళ్లు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యాక సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో ఆడాలి. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు నమోదయ్యాయి. మరి మూడో మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతుందో వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్లతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి. రెండో మ్యాచ్‌లో టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇంగ్లాండ్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు, రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1,692 పరుగులు నమోదయ్యాయి. ఇలా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కలిపి మొత్తం 3,365 పరుగులు వచ్చాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి. మూడో టెస్ట్ కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానం పిచ్‌పై గడ్డి ఉండడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. దీనివల్ల మ్యాచ్ ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, పిచ్ పాతబడుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. లార్డ్స్ చరిత్రలో ఇప్పటివరకు 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించలేదు . అంటే, ఈ పిచ్ బౌలర్లకు ముఖ్యంగా పేసర్లకు కొంత అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. అయినా, బ్యాట్స్‌మెన్‌లు నిలబడితే భారీ స్కోర్లు చేసే అవకాశం లేకపోలేదు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**